TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 155 | శుక్రవారం16 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



### జంతర్ మంతర్‌పై సుప్రీంకోర్టు

## కీలక ఆదేశాలు.. కేంద్రానికి నోటీసులు

జంతర్ మంతర్‌ను నిరసన ప్రదర్శనలకు కేటాయించిన ప్రాంతాల జాబితా నుంచి తొలగించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. వారి సమాధానాలు సంతృప్తికరంగా లేకపోతే చట్ట ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని ధర్మాసనం స్పష్టం చేసింది. జంతర్ మంతర్‌ను నిరసన స్థలంగా తొలగిస్తూ ఢిల్లీ పోలీసులు తీసుకున్న నిర్ణయాన్ని పిటిషనర్లు సవాలు చేశారు.

2



### ఢిల్లీలో పాఠశాలలకు మళ్లీ

## బాంబు బెదిరింపులు.. రంగంలోకి పోలీసులు

దేశ రాజధాని ఢిల్లీలో పలు పాఠశాలలకు గురువారం ఉదయం బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ రావడం తీవ్ర కలకలం రేపింది. పాఠశాలల యాజమాన్యాల సమాచారం మేరకు పోలీసులు, భద్రతా సిబ్బంది రంగంలోకి దిగారు. ఆయా పాఠశాలలకు వెంటనే చేరుకుని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని అధికారులు వెల్లడించారు. ఈ బెదిరింపులకు సంబంధించి పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కాగా, రెండు రోజుల క్రితమే ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో ఉన్న పాఠశాలలకూ ఇదే తరహా బెదిరింపులు వచ్చాయి.

2



2

### ఢిల్లీలో ఇంటర్నెట్ నిలిపివేతపై

## సుప్రీంకోర్టుకు కేంద్రం క్షమాపణలు..





### న్యాయవ్యవస్థను ఎవరూ

# బెదిరించలేరు

న్యాయస్థానంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు సరికాదు..

అవన్నీ బలహీనమైన ప్రయత్నాలే

రాజకీయ నాయకులు చేసే ప్రకటనలను తాము గమనిస్తూనే ఉన్నాం

సమాజంలో జరుగుతున్న పరిణామాలు తెలియకుండా తాము లేం

రాహుల్ గాంధీ, అఖిలేశ్‌కు నోటీసులు..

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్

న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి నాయకులు సుప్రీంకోర్టు వరకు చేపట్టిన నిరసన ప్రదర్శనపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. న్యాయస్థానంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు చేసే ప్రయత్నాలను ఎవరూ పట్టించుకోరని తేల్చిచెప్పారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ౡ×=) ప్రక్రియకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్ణయాలను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీతోపాటు ఇండియా కూటమి నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.

ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్, మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. అయితే, నోటీసులు జారీ చేసినంత మాత్రాన రాజకీయ నాయకుల ప్రవర్తనను సమర్థించినట్లు కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

### సింగరేణిని ప్రైవేటుపరం చేసే

## ప్రసక్తే లేదు: మంత్రి శ్రీధర్ బాబు

సింగరేణిని ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈరోజు (గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 12 ఏళ్ల తర్వాత కేటీఆర్‌కు సింగరేణి గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. సింగరేణిని బీఆర్ఎస్ పార్టీ ఏటీఎంలా వాడుకుందని ఆరోపించారు. కేటీఆర్ వాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు.



2

2



## సుప్రీంకోర్టు సంచలన తీర్పు.. మత మార్పిడితో రిజర్వేషన్ వర్తించదని స్పష్టం

### తెలంగాణలో మూడు వేల

## మంది రైతుల మృతి: హరీశ్ రావు

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతు బీమా ద్వారా లక్షా 28 వేల కుటుంబాలకు సాయం అందిందని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి బంద్ చేశారని మండిపడ్డారు. రైతు బీమా పథకం బాగుందని.. కొనసాగించాలని ఈ ప్రభుత్వాన్ని తాను పలుమార్లు కోరానని ఆయన వివరించారు. రాష్ట్రంలో మూడు వేల మంది రైతులు చనిపోయారని.. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.



2

### సీఈసీని రక్షించేందుకే ఇదంతా:

# అభిజిత్ దీప్కే

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను రక్షించేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందని సీజేపీ ఆరోపణ

ఎన్నికల జాబితా నుంచి 13 కోట్ల ఓట్లు తొలగించారని అభిజిత్ దీప్కే విమర్శ

ప్రభుత్వానిది 'ఒకే దేశం, ఒకే పార్టీ' నినాదమని విమర్శలు

నటుడు ప్రకాశ్ రాజ్, ఇతర నేతలతో కలిసి దీప్కే మీడియా సమావేశం

2



# జంతర్ మంతర్‌పై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు.. కేంద్రానికి నోటీసులు

న్యూఢిల్లీ:

జంతర్ మంతర్‌ను నిరసన ప్రదర్శనలకు కేటాయించిన ప్రాంతాల జాబితా నుంచి తొలగించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. వారి సమాధానాలు సంతృప్తికరంగా లేకపోతే చట్ట ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని ధర్మాసనం స్పష్టం చేసింది. జంతర్ మంతర్‌ను నిరసన స్థలంగా తొలగిస్తూ ఢిల్లీ పోలీసులు తీసుకున్న నిర్ణయాన్ని పిటిషనర్లు సవాలు చేశారు. ప్రత్యామ్నాయంగా ఇతర ప్రాంతాలను కేటాయించడం వల్ల ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం కష్టమవుతుందని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కుకు విఘాతం కలుగుతుందని వాదించారు. అయితే, విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. జంతర్ మంతర్‌ను నిరసన స్థలంగా తొలగించే నిర్ణయానికి ముందు ఒక కమిటీని ఏర్పాటు చేసి, దాని పరిశీలన అనంతరమే నిర్ణయం తీసుకున్నట్లు కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు.. ఈ అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులు సమర్పించే సమాధానాలను పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. కాగా, జంతర్ మంతర్‌ను నిరసన స్థలంగా తొలగించిన నిర్ణయంపై కేంద్రం, ఢిల్లీ పోలీసులు ఇచ్చే సమాధానాలు ఈ కేసులో కీలకంగా మారనున్నాయి. ఆ సమాధానాలను పరిశీలించిన తర్వాతే తదుపరి న్యాయపరమైన చర్యలపై స్పష్టత రానుంది.

# ఢిల్లీలో పాఠశాలలకు మళ్లీ బాంబు బెదిరింపులు.. రంగంలోకి పోలీసులు

న్యూఢిల్లీ:

దేశ రాజధాని ఢిల్లీలో పలు పాఠశాలలకు గురువారం ఉదయం బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ రావడం తీవ్ర కలకలం రేపింది. పాఠశాలల యాజమాన్యాల సమాచారం మేరకు పోలీసులు, భద్రతా సిబ్బంది రంగంలోకి దిగారు. ఆయా పాఠశాలలకు వెంటనే చేరుకుని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు గుర్తించలేదని అధికారులు వెల్లడించారు. ఈ బెదిరింపులకు సంబంధించి పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కాగా, రెండు రోజుల క్రితమే ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలో ఉన్న పాఠశాలలకూ ఇదే తరహా బెదిరింపులు వచ్చాయి. అక్టోబర్ 12న రోహిణిలోని వెంకటేశ్వర్ గ్లోబల్ స్కూల్, మౌంట్ అబు పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపులు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దీనిపై ఢిల్లీ అగ్నిమాపక శాఖకు సమాచారం అందడంతో సంబంధిత బృందాలు రంగంలోకి దిగి తనిఖీలు నిర్వహించాయి. అయితే, ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు.తాజాగా మరోసారి పలు పాఠశాలలకు బెదిరింపు ఈ-మెయిల్స్ రావడంతో విద్యాసంస్థల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. వరుస బెదిరింపుల వెనుక ఎవరు ఉన్నారు? ఈ-మెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయి? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఢిల్లీలో ఇంటర్నెట్ నిలిపివేతపై సుప్రీంకోర్టుకు కేంద్రం క్షమాపణలు..

న్యూఢిల్లీ:

దేశ రాజధాని ఢిల్లీలో అక్టోబర్ 10న ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడంపై సుప్రీంకోర్టుకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ క్షమాపణలు చెప్పారు. ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు పరిమిత ప్రాంతంలో మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసినట్లు వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఉన్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెబుతూ బుధవారం అఫిడవిట్ దాఖలు చేశారు.కాగా, ఇంటర్నెట్ నిలిపివేతపై అక్టోబర్ 11న సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ విషయంలో తమ గత ఆదేశాలను ఉల్లంఘించారంటూ కేంద్ర హోంశాఖ కార్యదర్శి, ఢిల్లీ పోలీస్ కమిషనర్, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హోంశాఖ కార్యదర్శి తన వివరణను నాలుగు పేజీల అఫిడవిట్ రూపంలో కోర్టుకు సమర్పించారు. ఈ సందర్భంగా ఇంటర్నెట్ సేవల నిలిపివేత మొబైల్ సెల్యులార్ డేటాకే పరిమితమైందని, వై-ఫై, బ్రాడ్‌బ్యాండ్ వంటి నాన్-సెల్యులార్ ఇంటర్నెట్ సేవలను, టెలికమ్యూనికేషన్ సేవలను నిలిపివేయలేదని ఆయన తెలిపారు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ఈ చర్య తీసుకున్నట్లు వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో భద్రతా నిబంధనలకు లోబడి ఇంటర్నెట్ సేవలను నిలిపివేసేందుకు అనుమతించేలా అక్టోబర్ 11న ఇచ్చిన ఆదేశాలను అవసరమైన మేరకు సవరించాలని కేంద్రం సుప్రీంకోర్టును కోరింది. కాగా, కేంద్రం సమర్పించిన వివరణపై సుప్రీంకోర్టు ఏ విధంగా స్పందిస్తుంది? అత్యవసర పరిస్థితుల్లో ఇంటర్నెట్ నిలిపివేతకు సంబంధించి ఎలాంటి మార్గదర్శకాలు వెలువడతాయి? అనే అంశాలపై ఆసక్తి నెలకొంది.

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు.. మత మార్పిడితో రిజర్వేషన్ వర్తించదని స్పష్టం

ఇంటర్నెట్ డెస్క్: రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు మరోసారి సంచలన తీర్పు వెలువరించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా మత మార్పిడి ప్రాతిపదికగా రిజర్వేషన్ ప్రయోజనాలు కల్పించేందుకు కృత్రిమ మార్గాలను సృష్టించడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం అభిప్రాయపడింది. మతం మారినంత మాత్రాన.. రిజర్వేషన్లు, వెనుకబడిన వర్గాల హోదా వంటి ప్రయోజనాలు ఆటోమేటిగ్గా పొందలేరని పేర్కొంది. ఈ మేరకు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ.. తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

ఏమిటీ వివాదం?

తమిళనాడులో హిందూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల నుంచి ఇస్లాం మతంలోకి మారినవారికి బీసీ ముస్లిం కేటగిరీలో కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు అవకాశం కల్పిస్తూ 2024 మార్చిలో ఉత్తర్వులు జారీచేసింది. మతం మారినంత మాత్రాన గతంలో పొందుతున్న రిజర్వేషన్ ప్రయోజనాలను కోల్పోకూడదని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే.. ప్రభుత్వ నిర్ణయం రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ఉందంటూ మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది.కాగా.. 2015లో హిందూ మతం నుంచి ఇస్లాంలోకి మారిన సమీర్ అహ్మద్ అనే వ్యక్తి.. తనను ముస్లిం లబ్బాయిస్ వర్గానికి చెందిన వ్యక్తిగా గుర్తిస్తూ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారు. స్థానిక తహసీల్దార్ అప్లికేషన్‌ను రిజెక్ట్ చేయడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణలో భాగంగా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల చట్టబద్ధతపై వివాదం రాజుకుంది. ప్రభుత్వం నోటిఫై చేసిన 7 బీసీ ముస్లిం సామాజిక వర్గాల్లో.. కేవలం మత మార్పిడితోనే సభ్యత్వం లభించదని హైకోర్టు స్పష్టం చేసింది. ఆయా వర్గాల్లో జన్మతః ఆధారంగా సమాజ గుర్తింపు కీలకమని పేర్కొంటూ.. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేసింది. దీంతో ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. అక్కడా ఊరట దక్కలేదు.

# న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరు



## న్యాయస్థానంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు సరికాదు..

## అవన్నీ బలహీనమైన ప్రయత్నాలే

## రాజకీయ నాయకులు చేసే ప్రకటనలను తాము గమనిస్తూనే ఉన్నాం

## సమాజంలో జరుగుతున్న పరిణామాలు తెలియకుండా తాము లేం

## రాహుల్ గాంధీ, అఖిలేశ్‌కు నోటీసులు..

## భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్

న్యూఢిల్లీ,

న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి నాయకులు సుప్రీంకోర్టు వరకు చేపట్టిన నిరసన ప్రదర్శనపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. న్యాయస్థానంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు చేసే ప్రయత్నాలను ఎవరూ పట్టించుకోరని తేల్చిచెప్పారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎ×=) ప్రక్రియకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్ణయాలను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీతోపాటు ఇండియా కూటమి నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల కమిషనర్, మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. అయితే, నోటీసులు జారీ చేసినంత మాత్రాన రాజకీయ నాయకుల ప్రవర్తనను సమర్థించినట్లు కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

### న్యాయస్థానంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు సరికాదు..

విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, న్యాయవాది గౌరవ్ భాటియా సుప్రీంకోర్టు ప్రాంగణంలో ఇండియా కూటమి చేపట్టిన నిరసన అంశాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్.. 'న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరు' అని వ్యాఖ్యానించారు. నిరసన ప్రదర్శన ద్వారా న్యాయస్థానంపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించారన్న వాదనపై స్పందిస్తూ.. అవన్నీ బలహీనమైన ప్రయత్నాలేనని పేర్కొన్నారు. బయట రాజకీయ నాయకులు చేసే ప్రకటనలను తాము గమనిస్తూనే ఉన్నామని, సమాజంలో జరుగుతున్న పరిణామాలు తెలియకుండా తాము లేమని వ్యాఖ్యానించారు.

### రాహుల్ గాంధీ, అఖిలేశ్‌కు నోటీసులు..

సుప్రీంకోర్టు వరకు నిరసన ప్రదర్శన చేపట్టడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌పై కూడా ధర్మాసనం విచారణ జరిపింది. ఈ వ్యవహారంలో రాహుల్ గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తోపాటు ఇతర నేతలకు నోటీసులు జారీ చేసింది. అక్టోబరు 12న ఇండియా కూటమి చేపట్టిన నిరసన సందర్భంగా సుప్రీంకోర్టు ప్రాంగణంలో రికార్డైన సీసీటీవీ దృశ్యాలను భద్రపరచాలని ఆదేశించింది. కాగా, సోమవారం నాడు రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి నాయకులు ఢిల్లీలోని బారాఖంబా రోడ్ నుంచి సుప్రీంకోర్టు వరకు నిరసన ప్రదర్శన నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొనడంతో సుప్రీంకోర్టు ప్రాంగణంలో భారీగా జనం గుమిగూడారు.

### ఎన్నికల సంఘం నిర్ణయాలపై ఇండియా కూటమి పిటిషన్..

ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలను సవాల్ చేస్తూ విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగత రాయ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, ఎన్సీపీ (ఎస్పీ) నేత సుప్రియా సూలే, శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్, సీపీఐ నేత డి.రాజా, జేఎంఎం నేత మహువా మాఝీ, సీపీఎం నేత ఎం.ఏ.బేబీ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నేత ఈటీ మహమ్మద్ బషీర్ పిటిషన్ దాఖలు చేశారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని రికార్డులను సమర్పించేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. ఎస్ఐఆర్ నిర్ణయాల రాజ్యాంగబద్ధతను పరిశీలించాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తమ అభ్యంతరాలను పరిష్కరించడంతోపాటు స్వతంత్ర కమిటీతో ఆడిట్ నిర్వహించాలని కోరారు. మొత్తం పది ప్రధాన డిమాండ్లను పిటిషన్‌లో ప్రస్తావించారు.

# సింగరేణిని ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదు: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,

సింగరేణిని ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈరోజు (గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 12 ఏళ్ల తర్వాత కేటీఆర్‌కు సింగరేణి గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. సింగరేణిని బీఆర్ఎస్ పార్టీ ఏటీఎంలా వాడుకుందని ఆరోపించారు. సింగరేణి ప్రతిష్ఠ దెబ్బతీసే విధంగా కేటీఆర్ వాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సింగరేణి టెండర్లు పారదర్శకంగా జరుగుతున్నాయని.. అందుకే కొన్ని శక్తులు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. సింగరేణికి బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల బకాయిలు పెట్టిందని తెలిపారు. సింగరేణి సంస్థను గత పదేళ్లు నడిపింది కేటీఆర్ కుటుంబ సభ్యులు కాదా అని నిలదీశారు. కేటీఆర్ డైవర్షన్ పాలిటిక్స్ మానుకో అంటూ హితవుపలికారు.బీఆర్ఎస్ విధానాల వల్లే సింగరేణిలో ఉత్పత్తి తగ్గిందని మంత్రి విమర్శించారు. సింగరేణి కార్మికులకు గత పదేళ్లలో ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేయాలని బీఆర్ఎస్ చూసిందన్నారు. తాడిచర్ల బ్లాక్‌ను ప్రైవేటు సంస్థకు ఇచ్చింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. సింగరేణిని ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తూ... ఎవరైనా చేస్తా అంటే ఊరుకోమని హెచ్చరించారు. సింగరేణి బొగ్గు నాణ్యతకు అనుగుణంగా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదన్నారు.జీ9 బొగ్గును సింగరేణి సరఫరా చేస్తుందని శ్రీధర్ బాబు అన్నారు. కేటీఆర్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవుపలికారు. యాదాద్రి థర్మల్ పవర్‌కు ప్రతి సంవత్సరం 14 మిలియన్ బొగ్గు అవసరమని.. దానికి అనుగుణంగా బీఆర్ఎస్ ప్రభుత్వం బొగ్గు ఉత్పత్తి ఎందుకు పెంచలేదని నిలదీశారు. కొత్త గణులపై ఎందుకు దృష్టి సారించలేదన్నారు. ఇప్పుడు అదే సమస్యగా మారి యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు ఇబ్బందిగా మారిందని.. తమ ప్రభుత్వం వచ్చాక నైనీ కోల్ బ్లాక్ నుంచి యాదాద్రి ప్లాంట్‌కు బొగ్గు సరఫరా చేస్తున్నామన్నారు. బొగ్గు ఉత్పత్తి నుంచి సరఫరా వరకు సాంకేతిక పర్యావేక్షణ ఉందని తెలిపారు.బొగ్గు మాయం అనేది కేవలం రాజకీయ ఆరోపణే అని మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన టెండర్ల విధానమే ఇప్పుడు అమలు చేస్తున్నామని చెప్పారు. అప్పుడు తప్పు కానిది ఇప్పుడు ఎలా అవుతుందని ప్రశ్నించారు. గత పదేళ్లు సింగరేణి కాంట్రాక్టులన్నీ బీఆర్ఎస్ నేతల అనుచరులకే కట్టబెట్టారని.. కళ్లున్నా చూడలేని కబోధిలా కేటీఆర్ మారారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులే లేరని కేసీఆర్ ప్రకటించారని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాంట్రాక్టు ఉద్యోగులకు దసరా బోనస్ ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# తెలంగాణలో మూడు వేల మంది రైతుల మృతి: హరీశ్ రావు

సిద్దిపేట,

: కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతు బీమా ద్వారా లక్షా 28 వేల కుటుంబాలకు సాయం అందిందని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి బంద్ చేశారని మండిపడ్డారు. రైతు బీమా పథకం బాగుందని.. కొనసాగించాలని ఈ ప్రభుత్వాన్ని తాను పలుమార్లు కోరానని ఆయన వివరించారు. రాష్ట్రంలో మూడు వేల మంది రైతులు చనిపోయారని.. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట నియోజకవర్గంలో 22 కుటుంబాలు రైతు బీమా లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.బీమా విషయంలో రైతులకు ఎలాంటి భరోసా ఇస్తుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. కొత్త బీమా పథకం వచ్చింది లేదు.. అవుతుందో లేదో తెలియదని పెదవి విరిచారు. అంతవరకు ఈ కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రభుత్వాన్ని నిలదీశారు. బీఆర్ఎస్ తీసుకొచ్చిన రైతు బీమా పథకాన్ని దేశం మొత్తం అభినందించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రైతులకు కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తే.. ఇప్పుడు అయిదారు గంటలు కూడా రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ బాధ్యత ముఖ్యమంత్రిదని అన్నారు. కానీ విద్యుత్ కోతల విషయంలో ఉన్నతాధికారులను సస్పెండ్ చేస్తా అంటే ఎలా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు.మూడు నెలల నుంచి రైతు బీమా ఆగిపోయిందని.. ఆ విషయం మీకు తెలుసా? లేదా? అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ రైతు కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వానికి ఆయన స్పష్టం చేశారు. రైతు బీమా పథకాన్ని ఎందుకు బంద్ చేశారు.. కేసీఆర్‌కు పేరు వస్తుందనా? లేక రైతుల మీద మీకు ప్రేమ లేగనా? అంటూ సీఎం రేవంత్‌కు చురకలంటించారు.వెంటనే ఈ బాధిత రైతు కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. ఎల్ఐసీలో రైతు ప్రీమియం కట్టాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించక పోతే బాధిత రైతు కుటుంబాలతో సీఎం ఇంటిని ముట్టడిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు హెచ్చరించారు.గురువారం సిద్దిపేటలో రైతు బీమా రాని కుటుంబాలతో ఎమ్మెల్యే హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ సమావేశంలో తమ సమస్యలను ఎమ్మెల్యే హరీశ్ రావు దృష్టికి బాధిత కుటుంబాలు తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో హరీశ్ రావు పై విధంగా స్పందించారు.

# సీఈసీని రక్షించేందుకే ఇదంతా: అభిజిత్ దీప్కే

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను రక్షించేందుకు మోదీ సర్కార్ ప్రయత్నిస్తోందని సీజేపీ ఆరోపణ

ఎన్నికల జాబితా నుంచి 13 కోట్ల ఓట్లు తొలగించారని అభిజిత్ దీప్కే విమర్శ

ప్రభుత్వానిది 'ఒకే దేశం, ఒకే పార్టీ' నినాదమని విమర్శలు

నటుడు ప్రకాశ్ రాజ్, ఇతర నేతలతో కలిసి దీప్కే మీడియా సమావేశం

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) నేత అభిజిత్ దీప్కే సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను రక్షించేందుకు ప్రధాని మోదీ ప్రభుత్వ వనరులను వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. సీఈసీ రాజీనామాను డిమాండ్ చేస్తున్న ప్రతిపక్ష నేతలు, నిరసనకారులను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంటోందని గురువారం ఆరోపించారు.ఢిల్లీలో నటుడు ప్రకాశ్ రాజ్, మరో నేత నేహా బోరాలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అభిజిత్ దీప్కే మాట్లాడారు. సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాను అరెస్ట్ చేసి తీహార్ జైలుకు పంపిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. "ఒక్క జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడటం కోసం ఢిల్లీ యువత వీధుల్లో పోరాడుతుంటే వారిని ఈడ్చుకెళుతున్నారు. సొంత పౌరుల మీదనే ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. సీఈసీని రక్షించడానికి ఇంత రాద్ధాంతం ఎందుకు?" అని దీప్కే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

13 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపణ

ఎన్నికల కమిషన్ తీరును, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను దీప్కే తీవ్రంగా తప్పుబట్టారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటముల మధ్య ఓట్ల తేడా కేవలం 2 శాతమేనని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ బీజేపీకి సహాయం చేస్తున్నారని ప్రజలు ఎందుకు అనుమానించకూడదని ప్రశ్నించారు.ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్ దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓటర్ల పేర్లను తొలగించిందని దీప్కే సంచలన ఆరోపణ చేశారు. ఓటర్ల జాబితాలో చనిపోయినట్లు ప్రకటించబడిన కొందరు వ్యక్తులను తాను కలిశానని ఆయన తెలిపారు. మోదీ ప్రభుత్వం తన పూర్తి యంత్రాంగాన్ని ఉపయోగించి జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడుతోందని విమర్శించారు.

'ఒకే దేశం, ఒకే పార్టీ' అజెండా

ప్రభుత్వం ప్రతిపాదించిన 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' అనేది కేవలం ఒక నినాదం మాత్రమేనని, దాని వెనుక ఉన్న అసలు అజెండా 'ఒకే దేశం, ఒకే పార్టీ' అని దీప్కే విమర్శించారు. దమ్ముంటే దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించాలని ఆయన ప్రధాని మోదీకి సవాల్ విసిరారు. అంతర్జాతీయ సమాజం ఏమనుకుంటుందోనని ప్రధాని భయపడుతున్నారా? అని ప్రశ్నించారు.

సీజేపీ నేతల అరెస్ట్

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జంతర్ మంతర్ వద్ద సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా, అజింక్యా షిండే నిరసన చేపట్టారు. పోలీస్ బారికేడ్లను దాటి నినాదాలు చేయడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు.

# ఆత్మీయ పలకరింపు: "ప్రతి ఇంటా నవ్వులు నిండాలని, ప్రతి ఒక్కరి కష్ట సుఖాల్లో తోడుండాలని మీ గడప వద్దకు ఆత్మీయ పలకరింపుతో మీ జీఎంఆర్




ప్రజల గుండెల్లో స్థానం: ప్రజల కళ్లలో ఆనందం చూడటమే ధ్యేయంగా ఆత్మీయ అనుబంధంతో అందరినీ కలుపుకుపోయే ప్రజాబంధు జీఎంఆర్

ప్రజలే నా బలం ప్రజా సేవయే నా మార్గం దేవరకద్ర ప్రగతి రథసారథి జీఎంఆర్

అధికారం కోసం కాదు ఆత్మీయత కోసం తపించే నాయకుడు, ప్రతి గుండెను పలకరించే మన జీఎంఆర్

అండగా జీఎంఆర్

కష్టమొస్తే కాదనడు పిలిస్తే పలకననడు దేవరకద్ర ప్రజల పాలిట కొంగుబంగారం మన జీఎంఆర్

ఆప్యాయతకు నిలువెత్తు రూపం ప్రజా సేవలో దూసుకుపోతున్న మన జననేత జీఎంఆర్

ప్రజల నమ్మకమే నా ఆయుధం వారి చిరునవ్వే నా విజయం మీ ఆత్మీయ పలకరింపుతో మీ ఎమ్మెల్యే జీఎంఆర్

గడప గడపకు +వీ= రాజకీయాలు ఎన్నికల వరకే రాజీ లేని సేవ ఎప్పటికీ ప్రతి గడపను ఆత్మీయంగా పలకరిస్తూ మీ జీఎంఆర్

దేవరకద్ర నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ... ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేస్తున్న ప్రజా నాయకుడు జీఎంఆర్



రామలీల మైదాన్ దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా నియామకమైన సందర్భంగా చిలువేరు శ్రీనివాస్ గారిని సన్మానించిన గౌరవవర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ నాగరాజ్ సార్ గారు




భారతదేశాన్ని విజ్ఞాన రంగంలో ఉన్నత శిఖరాలకు చేర్చాలనే ఆశయంతో జీవితాంతం కృషి చేసిన డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం గారు.క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర అభ్యాసం విజయానికి పునాదులని ఆయన జీవితం తెలియజేస్తుంది.

యువతకు స్ఫూర్తిప్రదాత కలాం గారికి జయంతి సందర్భంగా ఘన నివాళులు!



ఈ రోజు వరంగల్ జిల్లా మడికొండ సత్యసాయి ఫంక్షన్ హాల్ లో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఉమ్మడి జిల్లా సన్నాహక సమావేశంలో భాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి గార్లను కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలా సుమేర్ జైన్, మూడవ వార్డు కౌన్సిలర్ బాదావత్ వీరన్న , 9 వ వార్డు కాంగ్రెస్ నాయకులు ఏపూరి రమణయ్య.




నాగార్జునసాగర్

తేదీ:15-10-2026 గురువారం రోజున సాయంత్రం గంటల 07:30 నిమిషాలకు నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామం నందు శ్రీ దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా లిఅభిషేకం పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా విచ్చేస్తున్న,

స్థానిక శాసనసభ్యులు,
గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు

ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు,గ్రామ పెద్ద మనుషులు,గ్రామ వార్డు మెంబర్లు,గ్రామ ఉప సర్పంచ్,గ్రామ సర్పంచ్,సోషల్ మీడియా సభ్యులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా,మాజీ ప్రజాప్రతినిధులు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మరియు మండల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో హాజరు కాగలరు.

ఇట్లు,
ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్,
నాగార్జునసాగర్.

## వాసవి ఆలయంలో మాజీ ఎంపీ మాలోత్ కవిత ప్రత్యేక పూజలు

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా స్థానిక ఆర్యవైశ్య ప్రముఖుల ఆహ్వానం మేరకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలకు భారాస పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆర్యవైశ్య ప్రతినిధులు, ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆమె అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాలోత్ కవిత మాట్లాడుతూ, దేవీ నవరాత్రుల పర్వదినాన జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. లోక కళ్యాణార్థం నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో భక్తిభావనను, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి కృపతో నియోజకవర్గంతో పాటు మహబూబాబాద్ జిల్లా అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి సాధించాలని ఆమె ప్రార్థించారు.ఈ పూజా కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ముత్యం వెంకన్న, ప్రముఖులు చావుదరపు మోహన్ రావు, ఇమ్మడి రవి, శ్రీరంగం కిషోర్, మానాది రాజేష్, కనుమల్లపూడి వెంకటేశ్వర్లు, గూడూరు లచ్చయ్యలతో పాటు ఆలయ అర్చకులు నరసింహ మూర్తి, దుర్గాప్రసాద్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే దేశ ప్రగతి: రాష్ట్రపతి ముర్ము

దేశ సమగ్ర పురోగతిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, సమాజంలో మహిళలకు మరింతగా సాధికారత కల్పించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.విజయవాడలో గురువారం ప్రారంభమైన ప్రతిష్ఠాత్మక 'జాతీయ సరస్ మేళా'కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్వయం సహాయక సంఘాల మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మహిళల స్వావలంబన దేశాభివృద్ధికి ఎలా చోదకశక్తిగా మారుతుందో వివరించారు.గతంలో మహిళలు కేవలం గృహ నిర్వహణ, కుటుంబ ఆలనాపాలనకే పరిమితమై ఆర్థికంగా వెనుకబాటుతనంతో పాటు చిన్న అవసరాలకు కూడా ఇతరులపై ఆధారపడే దుస్థితి ఉండేదని రాష్ట్రపతి గుర్తుచేశారు. అయితే నేడు సమాజంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, మహిళలు తమ స్వశక్తితో ఆత్మనిర్భరత సాధించడమే కాకుండా, పదిమందికి ఆసరాగా నిలిచే స్థాయికి ఎదిగారని కొనియాడారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి ఆదాయార్జనలో భాగస్వాములు కావడం దేశ ఆర్థిక సమృద్ధికి విశేషంగా దోహదపడుతుందని స్పష్టం చేశారు. నారీ శక్తి అన్ని రంగాలలో ముందంజ వేస్తే నిర్దేశిత లక్ష్యం కంటే ముందుగానే, అంటే 2047 నాటికి ముందే 'వికసిత్ భారత్' స్వప్నం సాకారం కావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.అంతకుముందు రాష్ట్రపతి మేళా ప్రాంగణంలోని వివిధ స్వయం సహాయక బృందాల స్టాళ్లను ఆసక్తిగా పరిశీలించారు. చేనేత, హస్తకళా నిపుణులు రూపొందించిన ఉత్పత్తుల వివరాలను తెలుసుకున్న ఆమె, అక్కడి ఓ స్టాల్‌లో చేనేత చీరను కొనుగోలు చేసి డిజిటల్ పద్ధతిలో చెల్లింపులు జరిపి స్వయం సహాయక బృందాలకు స్ఫూర్తినిచ్చారు.











RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# కళ్లు మూసుకున్న టీవీ ఛానళ్లు



కాక్రోచ్ జనతా పార్టీ ఆరంభం నుండి దాని కార్యక్రమాల ప్రసారాలపై మన టీవీ ఛానళ్లు దూరంగా ఉంటున్నాయి. గత 12 ఏండ్లుగా దేశంలో ప్రధాని మోడీకి, ఆయన పాలనను ఎదురులేని కాలం నడుస్తోంది. టీవీ ఛానళ్లు కూడా ఆయన గొప్పలకు బాకాలయ్యాయి. అనూహ్యంగా తమాషా పేరుతో వచ్చిన సిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రత్యేకించి మోడీ, అమిత్ షాలను నిలదీస్తుంటే ఆ వార్తలను మన టీవీ ఛానళ్లు పక్కనబెడుతున్నాయి. 2026 –నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీకి నిరసనగా రెండు నెలల క్రితం తొలిసారిగా సిజెపి ఆందోళన చేపట్టినప్పుడు కూడా ఢిల్లీ పాలకుల పలుకులనే ఇవి ఉచ్చరించాయి. వీరి వెనుక విదేశీ శక్తులున్నాయని, వీరి ఉద్యమం దేశ భద్రతకు హానికారకమని కూడా ప్రైమ్‌టైమ్‌లో ఊదరగొట్టాయి. జులై 20న 'సంసద్ చలో' అంటూ సిజెపి పిలుపుపై దేశవ్యాప్తంగా యువత నుంచి వచ్చిన స్పందన ప్రభుత్వాన్నే దిగి వచ్చేలా చేసింది. కేంద్ర విద్యా మంత్రి రాజీనామా ఇవ్వడంతో ఇవే ఛానళ్లు ప్లేటు ఫిరాయించాయి. దేశమంతా వారి ఆందోళనను సమర్థిస్తుంటే, ఇక తప్పదన్నట్లు ఒక్క రోజులో గొంతు మార్చిన టీవీ ఛానళ్లు ఉన్నాయి. ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ, యువతను తప్పుపడితే ఛానల్ ప్రతిష్ట దెబ్బ తింటుందని, ఇచ్చిన కాక్రోచ్ పార్టీ నేతలు 'మా ఉద్యమం ఇక్కడితో ఆగదు, అడుగడుగునా సర్కారును నిలదీస్తూ, అంతా చక్కదిద్దే దాకా కొనసాగుతుంది' అని ప్రకటించారు. అప్పుడు కూడా ఈ ఛానళ్లు ముందుకొచ్చి సిజెపి నేతలని ఇంటర్వ్యూలు చేయలేదు. వారి కదలికలపై, మాటలపై వచ్చిన రీల్స్ తప్ప ప్రజాస్వామ్య పరిరక్షణలో నాలుగో స్తంబంలో భాగమైన మన దృశ్య ప్రసార మాధ్యమాలు ఆ వైపు వెళ్లలేదు. ఓట్ల సవరణ కోసం ఏర్పడ్డ 'సర్' తప్పిదాల రూపంలో కాక్రోచ్ పార్టీకి మరోసారి కేంద్రాన్ని ప్రశ్నించే అంశం దొరికింది. ఈ నెల పదవ తేదీన వారి నిరసన కోసం ఢిల్లీ, జంతర్ మంతర్‌ను మరోసారి వేదిక చేసుకున్నారు. ఈసారి ఢిల్లీలో సర్కారు ఎన్నడూ లేని ఆంక్షలను విధించింది. ఎన్ని అడ్డంకులు ఏర్పరచినా రకరకాల మార్గాల్లో ఢిల్లీ చేరిన యువజనులు తమ పంతం నెగ్గించుకున్నారనే చెప్పాలి. పదవ తేదీన దేశ రాజధానిలో.. దేశాన్ని అట్టుడుకిస్తున్న సమస్యపై యువత చేపట్టిన ఆందోళన, దానిని ప్రభుత్వం అణచివేసిన తీరును ప్రజలకు చూయించేందుకు టీవీ ఛానళ్లు ఈసారి కూడా ముందుకు రాలేదు. వాటి ప్రాథమ్యాలు వింతగా ఉంటాయి. అనుకోకుండా ఒక కోతి గుడిలో కనిపిస్తే అదో సంచలనం. నాలుగు సినిమా క్లిప్పింగ్స్ కలిపి ఓ కట్టుకథను అల్లి అద్భుత విషయంగా ప్రసారం చేయడమంటే మన టీవీలకు ఎంతో ఇష్టం. ఒక ఇంట్లోంచి రాత్రి విచిత్ర శబ్దాలు వస్తే అది ప్రైమ్‌టైమ్ కంటెంట్. శాస్త్రీయ రుజువులతో భయాన్ని పోగొట్టే కన్నా ఏవేవో క్షుద్ర వీడియో ముక్కలను చూయించి లేని భయాన్ని, మూఢనమ్మకాల్ని పెంచే ప్రయత్నం చేస్తున్నాయి. నాలుగు రోజుల ముందు అనగా ఇదే నెల 6న రాహుల్ గాంధీ, ఇండియా కూటమి నేతలతో కలిసి ఇదే 'సర్' సమస్యపైనే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆఫీసు ముట్టడికి బయలుదేరారు. వారిని పోలీసులు అడ్డగించడంతో దినమంతా ఆకాశవాణి భవన్‌లో చెట్ల కింద కూచున్నారు. సాయంత్రం పోలీసులు వారిని బలవంతంగా అరెస్టు చేసి తర్వాత వదిలిపెట్టారు. కాంగ్రెస్ ఆందోళన మాత్రం ప్రత్యక్ష కార్యక్రమంగా చాలా ఛానళ్లలో ప్రసారం అయింది. నిర్వాచన్ భవన్ ముందు బారికేడ్‌పై నిలబడి రాహుల్ గాంధీ త్రివర్ణ పతాకాన్ని ఊపిన దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిజానికి సిజెపి నేతలు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశాకనే ఇండియా కూటమి తమ ఆందోళన కార్యక్రమాన్ని ప్రకటించింది. సేవ 10వ తేదీన సిజెపి ఢిల్లీలో చేపట్టబోయే 'సర్' వ్యతిరేక ఆందోళనను కట్టడి చేయడానికి సర్కారు ముందు రోజే ఎన్నో ఆంక్షలను విధించింది. దీనిని మాత్రం టీవీలు దేశమంతా తెలిసేలా పదే పదే ప్రసారం చేశాయి. పదవ తేదీ ఢిల్లీకి వస్తే కష్టాల పాలు కాక తప్పదు అన్న రీతిలో, రావాలనుకున్న వారిని బెదరగొట్టే విధంగా ఈ ప్రసారాలు ఉన్నాయి. ఓ రకంగా తెల్లారితే జరగబోయే ఆందోళన కార్యక్రమాన్ని నిర్వీర్యం చేసే ఆలోచన కూడా ఈ కర్ఫ్యూ తరహా వాతావరణ ప్రసారం వెనుక దాగుందని కూడా అనుకోవచ్చు. పదవ తేదీ ఉదయమే ఢిల్లీలో పరిస్థితి ఎలా ఉందో టీవీలో చూద్దామంటే అసలు ఆ కార్యక్రమాన్ని మరిచిపోయినట్లే తెరపై ఏవేవో వేరే ప్రసారాలు వస్తున్నాయి కానీ ఢిల్లీ ముచ్చటే లేదు. మధ్యాహ్నం సమయంలో సిజెపి నేత అభిజిత్ దీప్కేను విమానంలోనే పోలీసులు అరెస్టు చేసిన వీడియో క్లిప్పింగ్ ఒకటి బయటకు వచ్చింది. అదే ప్రధాన వార్త అన్నట్లుగా టివి ఛానళ్లు దానినే ప్రసారం చేశాయి. ఢిల్లీలో యువతను బలవంతంగా పోలీసులు అరెస్టు తీరు ఓ వైపు సోషల్ మీడియాలో వరుసగా కనబడుతుండగా టీవీల్లో మాత్రం స్థానిక విశేషాలే దర్శనమిచ్చాయి. ఎపిలో స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు, తెలంగాణలో బతుకమ్మ తొలి రోజు విశేషాలు, జాతీయ వార్తల్లో ముఖేశ్ అంబానీని మన దేశ ప్రధానిగా సంబోధించిన ఎలెన్ మస్క్ పోస్ట్ ప్రధాన వార్తలయ్యాయి. ఢిల్లీలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని రాజకీయ విపక్షాలు అంటున్నాయి. టీవీల్లో వార్తల సెన్సార్ చూస్తుంటే ఎమర్జెన్సీ నీడ వాటిపై పడినట్లే ఉంది. పత్రికల్లో మాత్రం దద్దరిల్లిన ఢిల్లీ అని పతాక శీర్షికలు వస్తుంటే టీవీలు మాత్రం స్క్రోలింగ్స్‌తో సరిపెట్టుకున్నాయి. జంతర్ మంతర్ ప్రాంతం దిగ్బంధనం చేయడంతో ఉద్యమకారులు కన్నాట్ ప్లేస్ మార్గంలో తమ నిరసనను కొనసాగిస్తున్నారు. చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసేవరకు ఆందోళన విరమించమని సిజెపి ప్రకటించింది. పోలీసులకు, నిరసనకారుల మధ్య ఉద్రిక్త పరిస్థితియే కొనసాగుతోంది. మన న్యూస్ ఛానళ్ళు మాత్రం కెమెరాలను అటువైపు పంపడమే లేదు. దేశంలోని ప్రధాన టీవీ ఛానళ్లు అన్ని ప్రభుత్వం ద్వారా ప్రయోజనాలు పొందుతున్న పారిశ్రామికవేత్తల ఆస్తులయ్యాయి.

# మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

వాషింగ్టన్ :

ప్రముఖ ఇ – కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

**గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం**

న్యూఢిల్లీ:

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ–పేపర్ చందా ఈ–పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభుత్వ రంగ బ్యాంకులు భేష్..

### ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి

### రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు

### ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస

న్యూఢిల్లీ :

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.







నకిరేకల్ / మున్సిపాలిటీ

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నకిరేకల్ పట్టణంలోని 2, 9 వ వార్డుల్లో ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొని..అనంతరం అక్కడ నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా గాయని వేముల పుష్పక్క గారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడిని ఖండించిన తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం

కరీంనగర్‌లో చికిత్స పొందుతున్న జర్నలిస్టులు పొత్తూరు శేఖర్, సంపత్‌లను తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్‌తో పాటు ఫోరం నాయకులు పరామర్శించారు.గంభీరావుపేట ఎస్సై శ్రీకాంత్ కరీంనగర్ నుంచి శేఖర్, సంపత్‌లను తీసుకెళ్లి



పోలీస్ స్టేషన్‌లో థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపించారు. కోర్టులో హాజరుపరిచిన సమయంలో వారి గాయాలను గమనించిన న్యాయమూర్తి స్టేట్‌మెంట్ నమోదు చేసుకుని రిమాండ్‌ను తిరస్కరించి ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు. ప్రస్తుతం వీరు కరీంనగర్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.జర్నలిస్టులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన ఫోరం నాయకులు ఎస్సైని విధుల నుంచి తొలగించాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ పరామర్శలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లేపాక రాజేష్, రాష్ట్ర గౌరవ సలహాదారులు సుంచు లింగయ్య, ప్రేమ్ కుమార్, రాష్ట్ర కోశాధికారి బొట్ల సదానందం, రాష్ట్ర సహాయ కార్యదర్శి అనిల్, కొట్టేపల్లి గంగరాజు, జిల్లా ఇన్‌చార్జి లంక స్వామి, కే. ఎల్లయ్య, కొండ్ర శంకర్, జింక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన రాపోలు వెంకటేశ్వర్లు గారికి మంజూరైన రూ. 2 లక్షల సీఎంఆర్ఎఫ్ (జవీ=ఖీ) చెక్కును లబ్ధిదారునికి ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గారు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాల నిర్వాహకులకు పోలీసుల కీలక హెచ్చరిక!

దుర్గామాత ఉత్సవాల్లో డీజే సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదు!
నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గామాత మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి!
జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో టౌన్ డీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం!పోలీస్ ఇన్‌స్పెక్టర్ కె. ఆదిరెడ్డి, టూ టౌన్ ఎస్ఐ డి. సైదాబాబు కీలక సూచనలు!
ఉత్సవాల పేరుతో ప్రజలకు, భక్తులకు ఇబ్బందులు కలిగించవద్దని పోలీసుల సూచన!
డీజే సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయకూడదని స్పష్టమైన ఆదేశాలు!




దుర్గామాత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి!నిమజ్జనం రోజున పోలీస్ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలి!శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి!భక్తి పేరుతో ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదన్న సంకేతాలు!ప్రశాంతమైన ఉత్సవాల నిర్వహణకు పోలీసులకు సహకరించాలని మండపాల కమిటీలకు విజ్ఞప్తి!నల్గొండ టూ టౌన్ పోలీసుల కీలక సూచన --- భక్తితో ఉత్సవాలు నిర్వహించండి.. నిబంధనలు పాటించండి.. శాంతిభద్రతలకు సహకరించండి!

# సంక్షేమ పథకాలే కాంగ్రెస్ విజయానికి బలం

### ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలి

### రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలి

### కాంగ్రెస్ శ్రేణులకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి పిలుపు





సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :15 ( అన్వేషనేత్రం ):

నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , సీతక్క, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి ప్రధాన బలమని పేర్కొంటూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టి, అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.
వరంగల్ పట్టణంలోని కాజీపేట సత్యసాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని, పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు కూడగట్టాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రామచందర్ నాయక్, భూక్య మురళీ నాయక్, యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు, దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, తెలంగాణ



మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, చైర్‌పర్సన్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్చార్జ్లు, డీసీసీ అధ్యక్షులు, పిసిసి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతికతతో స్వరాజ్ ప్రొటెక్ట్ ట్రాక్టర్ మార్కెట్లోకి..

### నల్లగొండలో ట్రాక్టర్‌ను ప్రారంభించిన మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్ రెడ్డి



నల్లగొండ, అక్టోబర్ 15: నూతన ఆధునిక సాంకేతికతతో రూపొందించిన స్వరాజ్ ప్రొటెక్ట్ ట్రాక్టర్ మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో జిల్లాలోనే మొట్టమొదటగా పెద్ద సూరారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రైతు పిల్లి యాదగిరి యాదవ్ నల్లగొండలోని స్వరాజ్ ట్రాక్టర్ షోరూమ్ నుంచి నూతన ట్రాక్టర్‌ను కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా నల్లగొండ మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్ రెడ్డి గారు ట్రాక్టర్‌ను ప్రారంభించారు. అనంతరం షోరూమ్ నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు స్వయంగా ట్రాక్టర్‌ను నడిపి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ



జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, పెండెం పాండు, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, పెద్ద సూరారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాధారణ ప్రయాణికుడిలా మెట్రోలో ప్రయాణించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.

మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకు మెట్రో ప్రయాణం -- తోటి ప్రయాణికులతో సరదాగా ముచ్చట్లు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు సాధారణ వ్యక్తిలా హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించారు. మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకు మెట్రోలో ప్రయాణిస్తూ తోటి ప్రయాణికులతో సరదాగా ముచ్చటించారు.

మెట్రో రైలులో సాధారణ ప్రయాణికుడిలా ప్రయాణించిన ఆయన, ప్రయాణికులతో ఆప్యాయంగా మాట్లాడి సందడి చేశారు. ప్రజల మధ్య సాధారణంగా గడుపుతూ, వారితో కలిసిమెలిసి ముచ్చటించడం ఈ ప్రయాణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకు సాగిన ఈ మెట్రో ప్రయాణంలో తోటి ప్రయాణికులతో ఆయన జరిపిన సరదా సంభాషణలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాయి.

ప్రజలతో మమేకమవుతూ సాగిన బీర్ల అయిలయ్య గారి మెట్రో ప్రయాణం పలువురి దృష్టిని ఆకర్షించింది.



## సక్సెషన్ కోసం రూ.5 లక్షలు డిమాండ్.. రూ.2.50 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కిన రెవెన్యూ అధికారులు.

### కీసర డిప్యూటీ తహసిల్దార్ సందీప్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ రెడ్డి,రికార్డు అసిస్టెంట్ బాల కృష్ణ.



మేడ్చల్ జిల్లా : కీసర తహసిల్దార్ కార్యాలయంలో సక్సెషన్ కోసం రూ.5 లక్షలు డిమాండ్ చేశారనే ఆరోపణలకు రూ.2.50 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నరు.వివరాల్లోకి వెళ్తే ఇటీవల కీసరకు చెందిన పన్నుల పన్నాల బుచ్చి రెడ్డి భార్య పన్నాల సుశీల మృతి చెందడంతో పన్నాల గిరిధర్ రెడ్డి అనే వ్యక్తి తన తల్లి పేరు మీద ఉన్న సర్వే నెంబర్ 183,184 లో ఉన్న 3-00 ఎకరాల భూమిని సక్సెషన్ కోసం సంబంధిత కార్యాలయాన్ని సంప్రదించడు.ఏసీబీ డీసీపీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అయితే ఇట్టి భూమి 22ఏ లో ఉంది అని ఈ సక్సెషన్ పూర్తి చేసేందుకు సందీప్ రెడ్డి సుమారు రూ.5 లక్షలు డిమాండ్ చేశారు.22ఏ లో నుండి తీయాలి అంటే తహసిల్దార్ కి ఆర్డీఓ ఆఫీసులో సైతం డబ్బులు ఇవ్వాలి అని బాధితుడికి చెప్పడం జరిగింది.ఈ నేపథ్యంలో పన్నాల గిరిధర్ రెడ్డి రూ 2.50 లక్షలను మొదటగా ఎంఆర్ఓ కార్యాలయంలో విజయ్ కుమార్ రెడ్డికి అందజేసినట్లు సమాచారం.అనంతరం విజయ్ కుమార్ ఆ నగదును కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్ గా పేర్కొంటున్న బాలకృష్ణకు ఇచ్చినట్లు తెలిసింది.బాలకృష్ణ ఆ నగదును డిప్యూటీ తహసిల్దార్ సందీప్ రెడ్డి గదిలోకి తీసుకెళ్లి అతని బ్యాగ్ లో పెడుతున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నరు. ఈ ఘటనతో సంబంధిత కార్యాలయంలో కలకలం నెలకొంది.సక్సెషన్ వంటి కీలకమైన ప్రభుత్వ సేవల కోసం లంచం డిమాండ్ చేశారనే ఆరోపణలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.

## ఉస్మానియా యూనివర్సిటీలో గర్జించిన నరేందర్ మహారాజ్

ఉస్మానియా యూనివర్సిటీ:

ఉస్మానియా యూనివర్సిటీలో అఖిలపక్ష మరియు దళిత బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ సీఇ సి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, సర్ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లా కాలేజీ నుంచి ఆర్ట్స్ కాలేజీ వరకు భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు అనంతరం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో టీవీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ మహారాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై, ఎన్నికల సంఘం పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు.. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని చెప్పి డిమాండ్ చేశారు.అదేవిధంగా దేశ రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజుగా అభివర్ణించారు.అలాగే దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఎలాగైనా పట్టు సాధించాలని ఒక కుట్రతో ఈరోజు సర్ పేరుతో భారత రాజ్యాంగం మీద ,వ్యవస్థల మీద దాడులు జరుగుతున్నాయి.అనేక ఓట్లు కోట్లు ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తా ఉన్నది.ఈ ప్రయత్నాన్ని ఈరోజుతో అంతం చేయకుంటే భవిష్యత్తులో దేశ ప్రజల పరిస్థితి ఆగం అయితది అని అన్నారు.



# రెడ్‌క్రాస్ చైర్మన్‌గా డాక్టర్ హేమలత బాధ్యతల స్వీకరణ



నల్లగొండ, సెప్టెంబర్ 15 ( అన్వేషనేత్రం

):రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా డాక్టర్ హేమలత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రోచ్చారణలతో ఆశీర్వదించగా, సంస్థ ప్రతినిధులు, కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. సేవాభావంతో పనిచేస్తూ పేదలు, నిరుపేదలు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తానని తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య సేవలు, రక్తదాన శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ సభ్యుల సహకారంతో సంస్థ అభివృద్ధికి, సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు భీమనపల్లి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిన్న బిక్షమయ్య, కోశాధికారి కుంభం జ్యోతి, రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీరాములు, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు గోలి అమరేందర్‌రెడ్డి, గుంటి రామకృష్ణ, చిలుకూరు పరమాత్మ, గుర్రం ప్రభాకర్‌రెడ్డి, సుధారాణి, లతాకుమారి, నన్నూరి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష మంది ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి: డాక్టర్ పిడమర్తి రవి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేసిన పిడమర్తి రవి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరినీ గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలం అదేవిధంగా ఉద్యమకారుల గుర్తింపు కార్డు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించిన సందర్భంగా ఆన్లైన్ ద్వారా గుర్తింపు ప్రక్రియ ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఈరోజు గన్ పార్కు లోని అమరవీరుల స్తూపం దగ్గర దీూఖీ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం చేసిన పిడమర్తి రవి గారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల పైన ప్రేమ చిత్తశుద్ధి ఉండటంవల్లే తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని అన్నారు. ఆన్లైన్ పద్ధతిలో గుర్తింపు ప్రక్రియ ప్రారంభించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. నాలుగు విభాగాలలో ఉద్యమకారుల గుర్తింపు పక్కయ ప్రారంభమైందని ఒక్కొక్క విభాగంలో 25వేల మందికి లబ్ధి చేకూరితే లక్ష మంది





ఉద్యమకారులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. లక్షమంది ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తే ఈ లక్ష మంది కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలుగా ఉద్యమకారులుగా పనిచేస్తారని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల చరిత్రలో మునుపు ఎన్నడూ లేనివిధంగా రేవంత్ రెడ్డి గారు ఉద్యమకారుల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని పిడమర్తి రవి అన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం తెచ్చింది కేవలం తమ కుటుంబమే అన్నట్లు భావించారని తెలంగాణ తెచ్చింది పేదలు అట్టడుగు వర్గాలు మాత్రమేనని పిడమర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు డాక్టర్ అందే కృష్ణ, డాక్టర్ దుడపాక సురేష్, డాక్టర్ నరసింహ, ఎండి రహీం,నక్క మహేష్, జోగు గణేష్, మీసాల మహేష్, పాల్వాయి విజయ్,అంజి తదితరులు పాల్గొన్నారు

## వాజేడు, వెంకటాపురం కాంగ్రెస్ మండల అధ్యక్షుల ప్రకటన: నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్



?(ములుగు – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 15, 2026)

?టీపీసీసీ ఆదేశాల మేరకు వాజేడు, వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గురువారం ప్రకటించారు. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా చేపట్టిన ఈ నియామకాల్లో వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గతంలో బాధ్యతలు నిర్వహించిన సయ్యద్ హుస్సేన్‌ను తిరిగి నియమించగా, వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కాకర్లపూడి విక్రాంత్ వర్మను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మండల అధ్యక్షులకు పైడాకుల అశోక్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ... పార్టీ అధిష్ఠానం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా క్రమశిక్షణతో పనిచేయాలని నూతన నాయకులకు సూచించారు. ప్రజలకు, పార్టీకి మధ్య వారధులుగా నిలుస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మరియు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, కార్యకర్తలకు అండగా నిలవాలని, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవే లక్ష్యంగా, ఐక్యతతో ముందుకు సాగుతూ కాంగ్రెస్ పార్టీ విజయానికి నిరంతరం శ్రమించాలని ఆకాంక్షించారు.

# సమగ్ర కులగణనకు ప్రత్యేక సంకేత సంఖ్యలు తప్పనిసరి

## రాష్ట్రాల వారీగా కులాల జాబితాలు రూపొందించాలి

## బీసీ మేధావుల వేదిక జిల్లా సమన్వయకర్త నేలపట్ల చంద్రశేఖర్

నల్లగొండ,అక్టోబర్ 15( అన్వేషనేత్రం):

దేశంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన, వెనుకబడిన వర్గాలకు సంక్షేమ ఫలాల సముచిత పంపిణీ జరగాలంటే సమగ్రంగా, పారదర్శకంగా కులగణన చేపట్టాలని బీసీ మేధావుల వేదిక (బీసీఐఎఫ్) నల్గొండ జిల్లా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుత జనగణన విధానంలో అవసరమైన మార్పులు చేసి, వెనుకబడిన తరగతులకు జనాభా ప్రాతిపదికన తగిన గుర్తింపు, ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. జాతీయ కులగణన పోరాట కమిటీ, బీసీఐఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు పిలుపు మేరకు జిల్లా ప్రధాన సమన్వయకర్త నేలపట్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కులాల వివరాలను సమగ్రంగా నమోదు చేసేందుకు అవసరమైన మార్పులు చేసిన తర్వాతే జనగణన ప్రక్రియను కొనసాగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. జనగణన పట్టికలోని పదో ప్రశ్నలో ఇతర వెనుకబడిన తరగతుల వివరాలను స్పష్టంగా నమోదు





చేసేందుకు ప్రత్యేక ఎంపికల జాబితాను రూపొందించాలని సూచించారు. రాష్ట్రాల వారీగా గుర్తింపు పొందిన కులాల జాబితాలను అందుబాటులో ఉంచడంతోపాటు, ప్రతి కులానికి ప్రత్యేక సంకేత సంఖ్య కేటాయించాలని కోరారు. దీనివల్ల వివరాల నమోదులో తప్పులు, పునరావృతాలు, వర్గీకరణలో గందరగోళం నివారించవచ్చని తెలిపారు. సేకరించిన గణాంకాలను కులాల వారీగా పారదర్శకంగా ప్రకటించేందుకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జనాభాపై కచ్చితమైన గణాంకాలు అందుబాటులో ఉంటేనే విద్య, ఉద్యోగాలు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు, ఆర్థిక వనరుల పంపిణీలో న్యాయబద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కులగణన కేవలం జనాభా లెక్కింపునకు మాత్రమే పరిమితం కాదని, వివిధ సామాజిక వర్గాల వాస్తవ పరిస్థితులను అంచనా వేయడానికి, రాజ్యాంగబద్ధమైన హక్కులను పరిరక్షించడానికి, సామాజిక న్యాయాన్ని సాధించడానికి ఇది కీలకమని వివరించారు. రాష్ట్రాల వారీగా కులాల జాబితాల రూపకల్పన, ప్రతి కులానికి ప్రత్యేక సంకేత సంఖ్య కేటాయింపు, కులాల వారీగా గణాంకాల ప్రచురణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని, అవసరమైన మార్పులతో జనగణన నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వానికి తగిన ఆదేశాలు ఇవ్వాలని రాష్ట్రపతిని కోరినట్లు నేలపట్ల చంద్రశేఖర్ తెలిపారు. కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రం ప్రతిని రాష్ట్రపతి కార్యాలయానికి ఈ–మెయిల్ ద్వారా కూడా పంపినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీసీఐఎఫ్ బాధ్యులు చామల చంద్రశేఖర్, ఎం.ఏ. కరీం, శిరసవాడ చంద్రం, తిరందాసు రాందాసు, బ్రహ్మచారి, గోవర్ధన్, మెండె శేఖర్, మాదగాని శంకరయ్య, సీతారాములు, సికలంపట్ల శ్రీనివాస్, బొమ్మ కృష్ణయ్య, సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# దసరా నాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఓపీ సేవలు ప్రారంభం: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

(వరంగల్ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 15, 2026)

వరంగల్‌లో నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి



పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దసరా పండుగను పురస్కరించుకుని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఓపీ సేవలను ప్రారంభించేందుకు మొదటి దశ పనులను వేగవంతంగా పూర్తి చేశామని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుంచి ప్రతిరోజూ దాదాపు 3,000 మంది రోగులకు అత్యుత్తమ రీతిలో ఓపీ వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 17న హాఫ్ మారథాన్ పరుగు: వరంగల్, హనుమకొండ, కాజీపేట పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించిన సీపీ శ్వేత

?హనుమకొండ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 15, 2026

?వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, కాజీపేట ప్రాంతాల్లో ఈ నెల 17న ఉదయం 4:00 గంటల నుండి 10:00 గంటల వరకు హాఫ్ మారథాన్ పరుగు నిర్వహించనున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తెలిపారు. మారథాన్ సందర్భంగా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు.



?మళ్లించిన రవాణా మార్గాలు:

హైదరాబాద్ నుండి హనుమకొండకు వచ్చే వాహనాలు మరియు బస్సులు ఫాతిమా జంక్షన్ వద్ద మదర్ థెరిసా సెంటర్ మీదుగా ఎడమవైపునకు మళ్లి వడ్డేపల్లి చర్చి, తులసి బార్, కేయూసీ జంక్షన్, నయీంనగర్, సీపీఓ జంక్షన్ మీదుగా హనుమకొండ బస్టాండ్‌కు చేరుకోవాల్సి ఉంటుంది. హనుమకొండ నుండి హైదరాబాద్‌కు వెళ్లే వాహనాలు అశోక జంక్షన్ మీదుగా ములుగు రోడ్డు, పెద్దమ్మగడ్డ, కేయూసీ, తిరుమల బార్, వడ్డేపల్లి చర్చి, ఫాతిమా సెంటర్, కాజీపేట మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది. హనుమకొండ నుండి కరీంనగర్‌కు వెళ్లే బస్సులు అశోక జంక్షన్, ములుగు రోడ్డు, పెద్దమ్మగడ్డ, కేయూసీ మీదుగా ప్రయాణించాలి. ఖమ్మం నుండి హనుమకొండకు వచ్చే వాహనాలు సీఎస్ఆర్ గార్డెన్ జంక్షన్ వద్ద డైవర్షన్ తీసుకొని పోతన జంక్షన్ మీదుగా వెళ్లాలి.

?పూర్తిగా నిషేధించిన మార్గాలు:

ఉదయం 4:00 నుండి 10:00 గంటల వరకు సీఎస్ఆర్ గార్డెన్ జంక్షన్ నుండి అదాలత్ వైపు, అంబేద్కర్ జంక్షన్ నుండి కాలేజీ జంక్షన్ వరకు, అలాగే ఫాతిమా జంక్షన్ నుండి ఎన్ఐటీ వైపు వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధించారు. 100 ఫీట్ల రోడ్డుపై ఒకవైపు మాత్రమే వాహనాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. మారథాన్ సజావుగా సాగేందుకు ప్రజలు, ప్రయాణికులు ఈ ఆంక్షలను గమనించి పోలీసులకు సహకరించాలని కమిషనర్ కోరారు.

# ఆత్మకూరులో బీజేపీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు అవగాహన సమావేశం: ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు

ఆత్మకూరు – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 15, 2026

వరంగల్ – ఖమ్మం – నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం మరియు ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం బీజేపీ ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు మండల బీజేపీ అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ పోటీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు మాట్లాడుతూ... రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా



ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. తమ పరిసర ప్రాంతాల్లోని అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో కీలకమని, ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును పొందేలా చూసే బాధ్యత అందరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ మండల ఇంచార్జ్ ముత్యాల శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బలవంతుల రాజు, ఎమ్మెల్సీ మండల కన్వీనర్, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వేములపల్లి శ్రీలత, మాజీ జడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శులు రవ్వ శివప్రసాద్, ఊగ సాయికృష్ణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మామూనూరి శ్రీనివాస్, వంగాల బుచ్చిరెడ్డి, కోశాధికారి జక్కుల మహేందర్, బూత్ అధ్యక్షులు బూర దశరథం, బయ్యా మాలగం, బలభద్ర కైలాసపతి, ఆవుల సాంబయ్య, వరికెల రామకృష్ణ మరియు పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేయూలో వైభవంగా ఎజూా ఖ–19 స్టేట్ లీగ్ -- 2026 క్రికెట్ పోటీలు: ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

?(హనుమకొండ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 15, 2026)

?తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఎజూా ఖ–19 స్టేట్ లీగ్ -- 2026 క్రికెట్ టోర్నమెంట్ నాలుగో రోజు మ్యాచ్‌లు గురువారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్, రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యురాలు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నాలుగో రోజు పోటీల్లో భాగంగా అచ్చంపేట జట్టు వికారాబాద్ జట్టుతో, కరీంనగర్ జట్టు జనగాం జట్టుతో హోరాహోరీగా తలపడ్డాయి. యువ క్రికెటర్లలో దాగివున్న ప్రతిభను వెలికితీయడంతో పాటు రాష్ట్రస్థాయిలో క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ఇటువంటి ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా ప్రముఖులు స్పష్టం చేశారు.

?ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ... యువత కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసాన్ని, క్రమశిక్షణను, పట్టుదలను మరియు జట్టుగా కలిసి పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. యువ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవడానికి రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్లు సరైన వేదికగా నిలుస్తాయని, నిరంతరం సాధన చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో క్రికెట్ రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి, గ్రామీణ ప్రతిభను వెలికితీయడానికి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అండర్–19 స్థాయి నుంచే క్రీడాకారులకు ఇటువంటి పోటీ అనుభవం కల్పించడం ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో మెరిసే ఉత్తమ క్రీడాకారులను తయారు చేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రీడా ప్రాంగణ కార్యక్రమంలో టిసిఎ ప్రతినిధులు తాళ్లపల్లి జైపాల్, అక్మల్ సామీ, నవరసన్, బత్తుల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట



# టీ20కి టీమిండియా తుది జట్టు సిద్ధం

భారత్ -- వెస్టిండీస్ మధ్య ఐదు టీ20ల సిరీస్‌లో రెండో మ్యాచ్ శుక్రవారం, అక్టోబర్ 9న రాంచీలోని జేఎస్సీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనుంది. మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. లక్నోలో జరిగిన తొలి టీ20లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బౌలింగ్ చేసిన టీమిండియా వెస్టిండీస్‌ను 171 పరుగులకే పరిమితం చేసింది. ఆ తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన సెంచరీతో భారత్‌కు విజయాన్ని అందించాడు. ఇప్పుడు అదే జోరును కొనసాగించాలని టీమిండియా చూస్తోంది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ ఇటీవలి టీ20ల్లో ఆశించిన స్థాయిలో రాణించలేదు. గత నాలుగు టీ20ల్లో అతడి ఖాతాలో కేవలం 29 పరుగులే ఉన్నాయి. లక్నోలోనూ 11 పరుగులకే పెవిలియన్ చేరాడు. దీంతో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ కు అవకాశం ఇవ్వాలనే చర్చ మొదలైంది. అయితే గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టు యాజమాన్యం సంజూ సామర్థ్యం, అనుభవంపై నమ్మకం ఉంచుతోంది. తొలి మ్యాచ్‌లో భారత్ విజయం సాధించిన నేపథ్యంలో వెంటనే అతడిని పక్కన పెట్టే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. ఓపెనర్ అభిషేక్ శర్మ , మూడో స్థానంలో ఇషాన్ కిషన్ టీమిండియా బ్యాటింగ్‌లో కీలకంగా మారారు. 2026లో టీ20ల్లో అభిషేక్ 832 పరుగులు చేయగా, ఇషాన్ కిషన్ ఏకంగా 1042 పరుగులు సాధించాడు. అందుకే వీరిద్దరి స్థానాల్లో మార్పు ఉండే అవకాశం కనిపించడం లేదు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తొలి టీ20లో అద్భుతమైన సెంచరీతో తన ఫామ్‌ను చాటుకున్నాడు. రెండో మ్యాచ్‌లోనూ అతడిపైనే భారీ అంచనాలు ఉన్నాయి. అయ్యర్‌కు డిప్యూటీగా ఉన్న తిలక్ వర్మ 2026లో టీ20ల్లో 536 పరుగులు చేశాడు. భారత మిడిల్ ఆర్డర్‌కు అతడు కీలక బలంగా నిలుస్తున్నాడు. తొలి టీ20లో అరంగేట్రం చేసిన నామన్ ధీర్ మూడు వికెట్లు పడగొట్టి చరిత్ర సృష్టించాడు. దీంతో అతడికి మరో అవకాశం దక్కడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. పవర్ హిట్టర్ శివమ్ దూబే కూడా జట్టులో కొనసాగనున్నాడు. 2026 టీ20ల్లో అతడు 532 పరుగులు చేశాడు. అతడి స్ట్రైక్ రేట్ 166.77గా ఉంది. ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తొలి టీ20లో బంతితో కీలక పాత్ర పోషించాడు. రోవ్‌మన్ పావెల్, అకీల్ హొసైన్ వికెట్లు పడగొట్టడంతో పాటు షాయ్ హోప్, షమర్ స్ప్రింగర్ క్యాచ్‌లు అందుకున్నాడు. అలాంటి ప్రదర్శన తర్వాత రెండో టీ20లోనూ అతడి స్థానానికి ఎలాంటి ముప్పు కనిపించడం లేదు. జస్‌ప్రీత్ బుమ్రా అందుబాటులో లేని పరిస్థితిలో అర్ష్‌దీప్ సింగ్ ( భారత పేస్ దళానికి ప్రధాన ఆయుధంగా కొనసాగనున్నాడు. తొలి టీ20లో కమీల్ పూరన్ వికెట్ కూడా అతడే తీశాడు. కుల్దీప్ యాదవ్ రవి బిష్ణోయ్ స్థానంలో జట్టులోకి వచ్చి వెంటనే ప్రభావం చూపించాడు. రెండు కీలక వికెట్లు తీసుకున్న అతడు రెండో టీ20లోనూ కొనసాగనున్నాడు. అయితే మయాంక్ యాదవ్ తొలి మ్యాచ్‌లో పెద్దగా ఆకట్టుకోలేదు. 4 ఓవర్లలో 40 పరుగులు ఇచ్చాడు. భారత బౌలర్లలో అతడి ఎకానమీ అత్యంత పేలవంగా ఉంది. అయినా మయాంక్‌ను జట్టు యాజమాన్యం మరోసారి పరీక్షించే అవకాశం ఉంది. అతడిని భారత క్రికెట్‌లో అత్యంత ఫాస్ట్ బౌలింగ్ ప్రతిభగా చూస్తున్న నేపథ్యంలో వెంటనే పక్కన పెట్టకపోవచ్చు. అతడి పోటీదారు ప్రిన్స్ యాదవ్ ఇటీవలే గాయం నుంచి కోలుకున్నాడు. లక్నో విజయంతో భారత్ ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఇప్పుడు రాంచీలో సిరీస్ ఆధిక్యాన్ని 2–0కి పెంచడమే లక్ష్యం. సంజూ శాంసన్ తన ఫామ్‌ను తిరిగి అందుకుంటాడా? మయాంక్ యాదవ్ బౌలింగ్‌లో పుంజుకుంటాడా? శ్రేయస్ అయ్యర్ మరోసారి బ్యాట్‌తో మెరుస్తాడా? ఈ మూడు అంశాలు రెండో టీ20పై ఉత్కంఠను పెంచుతున్నాయి.




## 12 జట్లతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్..!

### టెస్ట్ క్రికెట్ భవిష్యత్తుపై ఐసీసీ కీలక ప్రణాళిక

టీ20 క్రికెట్‌కు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఫ్రాంచైజీ లీగ్‌ల కారణంగా టెస్ట్ మ్యాచ్‌లకు తగినంత సమయం, ప్రేక్షకాదరణ దక్కడం లేదనే చర్చ కూడా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో సంప్రదాయ టెస్ట్ క్రికెట్‌కు కొత్త ఊపు తీసుకురావాలనే ఆలోచనతో ఐసీసీ కీలక మార్పులను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో తొమ్మిది జట్లు మాత్రమే పోటీపడుతున్నాయి. 2029--2031 సైకిల్‌లో మరో మూడు పూర్తి సభ్య దేశాలను చేర్చే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. కొత్త ప్రతిపాదన అమల్లోకి వస్తే జింబాబ్వే, ఐర్లాండ్, అఫ్గానిస్థాన్ జట్లు అడుగుపెట్టనున్నాయి. దీంతో క్రికెట్ చరిత్రలో తొలిసారి మొత్తం 12 పూర్తి సభ్య దేశాలు ఒకే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఇది కేవలం జట్ల సంఖ్య పెంచే నిర్ణయం మాత్రమే కాదు. టెస్ట్ క్రికెట్‌ను మరిన్ని దేశాలకు విస్తరించేందుకు కీలక అడుగుగా మారే అవకాశం ఉంది. మొదట బలమైన జట్లను ఒక విభాగంలో, మిగిలిన జట్లను మరో విభాగంలో ఉంచే 'టూ టైర్' విధానంపై ఆలోచన జరిగినట్లు సమాచారం. అయితే చిన్న దేశాలకు పెద్ద జట్లతో ఆడే అవకాశాలు తగ్గిపోవడం, ఆదాయంపై ప్రభావం పడే ప్రమాదం ఉండటంతో ఆ ఆలోచనను పక్కన పెట్టే అవకాశం కనిపిస్తోంది. కొత్త ప్రణాళిక ప్రకారం మొత్తం 12 జట్లు ఒకే డివిజన్‌లో కొనసాగుతాయి. ప్రస్తుతం పాయింట్ల కోసం కనీసం రెండు మ్యాచ్‌ల సిరీస్ అవసరం. అయితే చిన్న క్రికెట్ దేశాలకు రెండు లేదా మూడు టెస్టుల సిరీస్ నిర్వహించడం ఆర్థికంగా భారంగా మారుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా 2029 సైకిల్ నుంచి ఒక్క టెస్ట్ మ్యాచ్ మాత్రమే జరిగినా పాయింట్లు కేటాయించే అంశాన్ని ఐసీసీ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇది జింబాబ్వే, ఐర్లాండ్, అఫ్గానిస్థాన్ వంటి దేశాలకు పెద్ద ఊరటగా మారవచ్చు. చిన్న దేశాల్లో టెస్ట్ మ్యాచ్‌లు నిర్వహించడం క్రికెట్ బోర్డులకు భారీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ప్రత్యేక ఆర్థిక సహాయం అవసరం కావచ్చు. 12 జట్లతో నిర్వహిస్తే మ్యాచ్‌ల సంఖ్య పెరుగుతుంది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న టీ20 ఫ్రాంచైజీ లీగ్‌లకు సమయం కేటాయించడం ఐసీసీకి పెద్ద సవాలుగా మారనుంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA




## 'మొహబ్బత్' సినిమా టీజర్ ఆవిష్కరణ!

సంతోష్ రాజా, శ్రేయాస్ సేన్ ప్రధాన జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'మొహబ్బత్'. ఏబీఎస్ ప్రొడక్షన్స్ పతాకంపై మ్యాక్ దర్శకత్వంలో అఫ్రోజ్ షేక్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రాయలసీమ నేపథ్యంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా రూపుదిద్దుకుంటున్న ఈ మ్యూజికల్ ఎమోషనల్ లవ్‌స్టోరీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ఆవిష్కరణోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ ప్రత్యేక వేడుకకు ప్రముఖ హీరో నవదీప్ మరియు టాలెంటెడ్ డైరెక్టర్ కరుణకుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వీరితో పాటు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సలీమ్ షేక్, దర్శకుడు మ్యాక్, సినిమాటోగ్రఫర్ వైఎస్ కృష్ణ, రచయిత కలాం, నటులు అజయ్ ఘోష్, ఈశ్వర్ సాయి, మనోజ్, సాత్విక్, సంతోషి, దుర్గ తదితరులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేదికపై చిత్ర యూనిట్ సభ్యుల సమక్షంలో హీరో నవదీప్ సినిమా టీజర్‌ను ఆవిష్కరించి, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. నవదీప్ మాట్లాడుతూ.. నిర్మాత అఫ్రోజ్ అమెరికాలో మంచి ఉద్యోగం చేస్తూనే, తన సొంత ఊరిలో ఒక స్కూల్‌ను నిర్మించడమే కాకుండా, ఇప్పుడు తన కలల సినిమాను ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## 'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి లేనట్లే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. దీంతో సినిమా కథ, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన పలువురు ప్రముఖ కథానాయికలు కనిపించనున్నారనే వార్తలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీపికా పదుకొణె, రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ వంటి పేర్లు ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌తో ముడిపడి ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలో మరో హీరోయిన్ పేరు కూడా తెరపైకి వచ్చింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ సినిమాల్లోనూ గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య లక్ష్మి 'రాకా'లో నటించబోతున్నారంటూ ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్త అభిమానుల్లోనూ ఆసక్తిని పెంచింది.అయితే తాజాగా ఈ ప్రచారంపై ఐశ్వర్య లక్ష్మి స్వయంగా స్పందించింది. తాను 'రాకా' సినిమాలో భాగం కాదని ఆమె స్పష్టం చేసింది. అంతేకాదు, తనను ఎవరైనా ఈ సినిమాలో చేర్చాలని సరదాగా స్పందించడం ఆసక్తికరంగా మారింది. దీంతో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐశ్వర్య లక్ష్మి 'రాకా' తారాగణంలో లేరని భావించవచ్చు. అయితే సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో భవిష్యత్తులో తారాగణానికి సంబంధించి మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది. అల్లు అర్జున్, అట్లీ కలయికలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అట్లీ గతంలో భారీ కమర్షియల్ అంశాలతో సినిమాలను తెరకెక్కించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు అల్లు అర్జున్‌తో కలిసి చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు సమాచారం. సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు భాగం కానున్నారనే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా కథకు అనుగుణంగా ఒకటి కంటే ఎక్కువ కీలక మహిళా పాత్రలు ఉండనున్నాయని, వాటి కోసం స్టార్ హీరోయిన్లను తీసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే పూర్తి తారాగణంపై చిత్రబృందం అధికారికంగా ప్రకటించే వరకు ప్రచారంలో ఉన్న పేర్లను నిర్ధారించలేం.'రాకా' సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. కథ, నటీనటులు, సాంకేతిక విభాగం ఇలా ప్రతి విషయంలోనూ భారీగా ప్లాన్ చేస్తున్న ఈ సినిమా అల్లు అర్జున్ అభిమానుల్లోనే కాకుండా ఇతర భాషల ప్రేక్షకుల్లోనూ ఆసక్తిని పెంచుతోంది.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434